

# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 23, జూన్ 2025

4 పేజీలు




## సైబర్ మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



రాయచోటి జూన్ 22 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి వలలో పడవద్దని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఈ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారులిసైబర్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు ముఖ్యంగా గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు ఏపీకె ఫైల్స్ జీమెయిల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి లాటరీ తగిలిందని బహుమతులు వచ్చాయని చెప్పే మోసపూరిత సందేశాలను నమ్మవద్దని కోరారు అలాగే బ్యాంకు ఖాతా వివరాలు ఏటీఎం పిన్ ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సురక్షితమైన వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని ఎస్పీ నొక్కి చెప్పారు అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ మోసాలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## అమ్మవారి సేవలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారి

తిరుచానూరు, జూన్ 22 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జగన్మోహన్ రెడ్డి నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

**జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్**




మదనపల్లి జూన్ 22 మనం న్యూస్: జగన్మోహన్ రెడ్డి ఏమో తన కార్ తో అడ్డము వచ్చిన వాళ్ళ తలలని తొక్కిస్తాడు "తొక్కుకుంటూ పోవాలే" అని చెప్తాడు. వైసిపి కార్యకర్తలు ఏమో ఎవడొచ్చిన రప రప తలలు నరుకుతామంటారు ఇలాంటి రాజకీయ పార్టీ ఇలాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ కి గాని భారతదేశానికి గాని రాజ్యాంగానికి చేటు దయచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైసిపి విముక్తా ఆంధ్ర ప్రదేశ్ ని నిజం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఈ రౌడీల నుంచి ఫ్యాక్షనిస్టు, కూని కోరు బావాలు ఉన్న జగన్మోహన్ రెడ్డి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్రులది- జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు అవలంబించని ధోరణి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రౌడీయిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషిస్తూ గాంజా స్మగ్లర్లని రౌడీ మూకలని హత్యలు మానభంగాలు చేసే సంఘవిద్రోహశక్తుల్ని ప్రోత్సహిస్తూ వాళ్ళని రాజకీయంగా ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసేకి ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల పైన ఉంది మొన్న పల్నాడులో జగన్మోహన్ రెడ్డి పరామర్శ అనే కారణంతో బల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించి ఆ కార్యక్రమంలో తన సొంత కారు కింద ఒక వ్యక్తిని తల పగిలే విధంగా అతని మరణానికి కారణమై కనీసం వాళ్ళని పట్టించుకోకుండా అతని చావుకు వీళ్లకు కారణం లేనట్టు తప్పించుకొని ఆ కార్యక్రమం సక్సెస్ అయిందని ప్రజల్లో ప్రూవ్ చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ప్రవర్తించారే తప్ప కనీసం అతని జగన్మోహన్ రెడ్డి సొంత కారు కింద పడి ఒక వ్యక్తి మరణం చెందితే కనీసం వారిని పరామర్శించిన దాఖలాలు లేవు. ఇదే వ్యక్తి తన తండ్రి చనిపోయినప్పుడు బాధతో మరణించారని కొన్ని వందల మందిని ఐదు సంవత్సరాల పాటు ఓదార్పు యాత్ర పేరుతో పరామర్శించిన సంగతి మనందరికీ తెలిసిందే అలాంటి వ్యక్తి ఈరోజు అతని కారు కింద పడి ఒక అమాయకం ప్రాణం కోల్పోతే దాన్ని ఈరోజు పరామర్శించిన పాపన్న పోలేదు జగన్మోహన్ రెడ్డి పైగా స్మగ్లర్లకు వత్తాసు పలుకుతాడు మానభంగాలు హత్యలు చేసే రౌడీలకు వత్తాసు పలుకుతాడు మేము అధికారంలోకి వస్తే నరుకుతామని మాట్లాడే ఉన్మాదులకు సపోర్ట్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్ ఇస్తాడు ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి దేశానికి మరీ ముఖ్యంగా మన భారత దేశ రాజ్యాంగానికి ముప్పు ఇకనైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చిన వీళ్ళకి బుద్ధి రాకపోగా మరింత విపరీత బుద్దులు మరింత దాడి చేసే తత్వం వస్తుంది ప్రజలందరూ గమనించాలి వైఎస్ఆర్సిపి కి వచ్చే ఎన్నికల్లో గాని ఏ ఎన్నికల్లో గాని మద్దతు ఇవ్వకుండా వైఎస్ఆర్సిపి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి పారదోయాల్సిన అవసరం ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలి అని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు అమర్ నారాయణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీత, మాలతి రమేష్, నగీన, రమణారెడ్డి, చిరంజీవి, రమణ, రెడ్డి ప్రసాద్, రమేష్, యువ నాయకులు దేవేంద్ర ,మనోజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు



## భక్త జన సంద్రమైన బోయకొండ

చౌడేపల్లి జూన్ 22 మనం న్యూస్... పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం దిగుపల్లి పంచాయతీ ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు. ఆంధ్ర రాష్ట్రమే కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి మొ క్కులు తీర్చుకున్నారు. ఆదివారం కొండ దినం కావడంతో అర్చకులు అమ్మవారికి అర్చక అభిషేకాలు గావించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆల ఈవో ఏకాంబరం భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి ఏసీ బస్సును విరాళంగా అందించిన అశోక్ లేలాండ్ సంస్థ



తిరుమల, జూన్ 22, మనం న్యూస్:ప్రఖ్యాత ఆటో మొబైల్ కంపెనీ, అశోక్ లేలాండ్ సంస్థ టిటిడికి ఒక 41-సీటర్ ఏసి బస్సును ఆదివారం నాడు విరాళంగా అందించారు.సుమారు రూ. 35 లక్షల విలువైన ఈ బస్సును అశోక్ లేలాండ్ మధ్యస్థ మరియు భారీ వాణిజ్య వాహనాల అధ్యక్షుడు సంజీవ్ కుమార్ శ్రీవారి ఆలయం ముందు టిటిడికి విరాళంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏడాది అశోక్ లేలాండ్ కంపెనీ వారు టిటిడి కి ఒక ఆటోమొబైల్ వాహనాన్ని విరాళంగా అందిస్తున్నామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడ ఏసీ బస్సును అందజేసామని సంజీవ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, టిటిడి తిరుమల డిపో డిఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సూపర్ హిట్

**మాజీ ఎమ్మెల్సీ మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌని వారి శ్రీనివాసులు**




శాంతిపురం మండలం జూన్ 22 మనం న్యూస్: రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం శనివారం రాష్ట్రంలో సూపర్ హిట్గా నిలిచిందని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు సమర్థవంతంగా తగిన చర్యలు తీసుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారన్నారు. ప్రపంచ దేశాలు ఆంధ్ర రాష్ట్రం వైపు చూసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణంగా నిలిచింది అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలలో యోగాను పాపులర్ చేయగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా 175 దేశాలలో 12 లక్షల ప్రదేశాల్లో ప్రజలు యోగ చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేసిందని పేర్కొన్నారు. గతంలో సూరత్ లో 1,50,000 మంది మాత్రమే యోగాలో పాల్గొన్నారని, అయితే నేడు 3 లక్షలకు పైబడి ప్రజలు యోగ లో పాల్గొని రికార్డు నెలకొల్పారని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతానికి నారా లోకేష్ నెల రోజులపాటు శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమం విజయవంతం పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం నారా లోకేష్ ను ప్రత్యేకంగా అభినందించారని వివరించారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన ప్రజా సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.


## భూదాహంలో తుమ్మ చెట్లపల్లి బ్రదర్స్..!!

**విధవరాలి భూమి ఆక్రమణ**

**బిడ్డలతో కలసి బాధితురాలు నిరసన**



కురబలకోట, జూన్ 22, మనం న్యూస్ : కురబలకోట మండలం అంగళ్లు గ్రామం తుమ్మ చెట్ల పల్లి బ్రదర్స్ కు భూ దాహం పట్టింది. విలువైన భూములపై కన్నేసి లిటిగేషన్ పత్రాలతో ఆక్రమించుకుంటున్నారు. ఇటీవల ఎమ్ఆర్ఆర్ రైస్ మిల్లు వద్ద భూముల ఆక్రమించారు. తాజాగా ఈ భూములకు సమీపంలో అంగళ్ళు హైవే పక్కన ఉన్న విధవరాలి భూమిని ఆక్రమించారు. వీరి భూ ధాహం కలకలాన్ని సృష్టిస్తోంది. కురబలకోట మండలం అంగళ్లులో తన భూమిని ఆక్రమంగా ఆక్రమించారని మండలంలోని కనసానివారిపల్లెకు చెందిన జి. శకుంతల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమిత భూమి వద్ద బిడ్డలతో కలసి ఆదివారం ఆమె నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధితురాలు శకుంతల ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని కనసానివారిపల్లెకు చెందిన యువరైతు గాండ్లపెంట రెడ్డెప్పరెడ్డి (38) ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందారు. ఆ విషాదం నుండి ఇంకా కోలుకోక ముందే అంగళ్లులో కడప మార్గంలో హైవే పక్కన ఉన్న ఆమెకు చెందిన 92 సెంట్లు భూమిపై మండలంలోని తుమ్మచెట్లపల్లెకు చెందిన భూముల ఆక్రమించే బ్రదర్స్ కన్నేసి ఆక్రమించారని బాధితురాలు శకుంతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లిటిగేషన్ డాక్యుమెంట్ సృష్టించి భూఆక్రమణకు పాల్పడ్డారని వేదన పడుతోంది. వంశ పారంపర్యంగా ఆధీనంలో వున్న భూమికి న్యాయం చేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడతామని ఉన్నతాధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఆదివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా ఆక్రమిత భూమి వద్ద బాధితురాలు అత్త బిడ్డలతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ గా రాళ్లు నాటారని తెలిపారు. భూ హక్కు పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాసుబుక్కులు కూడా ఉన్న తమ భూమిని ఆక్రమించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతరుల వద్ద ఈభూమిని కొన్నట్లు ఆక్రమణ దారులు చెబుతున్నారు. ఇదే మా జీవనాధారమని న్యాయం చేయకపోతే బిడ్డలతో సహా ఆత్మహత్యే శరణ్యమని బాధితురాలు శకుంతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ప్రాణాలైనా వదులుకుంటామని భూమిని మాత్రం



## పోటుకనుమ లోభక్తి శ్రద్ధలతో ద్రౌపది కళ్యాణం

పూతలపట్టు జూన్ 22( మనం న్యూస్ ) పూతలపట్టు మండలం పోటు కనుమ లో జరిగే మహాభారతంలో భాగంగా ఆదివారం ద్రౌపతి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవమూర్తులను పూలతో అలంకరించి కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ద్రౌపది కళ్యాణం ఉభయదారులుగా రుక్మిణి కుటుంబ సభ్యులు వ్యవహరించారు

### గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు

## స్థల పరిశీలనకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సుడిగాలి పర్యటన



(గంగాధర నెల్లూరు జూన్22,మనం న్యూస్):చిత్తూరు తర్చూరు జాతీయ రహదారి , పరిధిలోగంగాధర్ నెల్లూరు మండలం బాలగంగనపల్లి, పద్మాపురం , ఎస్ఆర్ పురం రెవిన్యూలో పాతపాలెం దాసరిగుంట, సింధూ రాజపురం భూములను ఆదివారం పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎస్ఆర్ పురం రెవెన్యూలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని బాగున్నాయి..ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుకు రైతులు భూములు ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో శుభ పరిణామం అని తెలిపినఎమ్మెల్యే డాక్టర్ థామస్ .మా గ్రామంలో పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి మా చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు అభివృద్ధి చెందుతారు... రైతు గోవింద్ అన్నారు.బాలగంగాన పరిధిలో ఎస్ఆర్ పురం పరిధిలో రెండు పరిశ్రమలు బయోటెక్ పరిశ్రమ పాలీహౌస్ పరిశ్రమ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామనిఈ రెండు పరిశ్రమలకు ఏర్పాటుకు స్థలాలు అనుకూలంగా ఉన్నాయి ..త్వరలో పరిశ్రమలకు సంబంధించిన టీం స్థలాన్ని పరిశీలిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు..రైతులు,ప్రజలు నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఆదివారం తిరుపతి పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల నగర మహాసభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం సిఐటియు కార్యాలయం నందు ప్రతినిధులతో సభ నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులు గా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాల సుబ్రమణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు కె. వేణుగోపాల్, నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. డి. శ్రీనివాసులు మాట్లాడుతూ:ఐ-వేలాది భవన నిర్మాణ కార్మికులు రోజువారీ జీవనాధారంగా తమ శ్రమను వినియోగిస్తున్నప్పటికీ, వారి హక్కులు, భద్రతలను నిర్లక్ష్యం చేయడమే ప్రభుత్వాల విధానంగా మారిందని నాయకులు మండిపడ్డారు. కార్మికుల సంక్షేమ బోర్డు కాలపరిమితి ముగిసిన కార్డులతో కొనసాగుతుండటంతో వేలాది మంది కార్మికులకు ప్రభుత్వ పథకాలు దూరమవుతున్నారని తెలిపారు. కార్మికులకు అనారోగ్య పరిస్థితుల్లో వైద్య సాయం, ప్రమాద బీమా, పిల్లలకు విద్యా సహాయం, వృద్ధాప్యంలో పెన్షన్ వంటి పథకాల అమలుకు సంబంధించి ఏదైనా




అభ్యర్థన పెట్టినా స్పందన లేదని తెలిపారు. గత రెండేళ్లలో తిరుపతి నగర పరిధిలోనే అధికారికంగా 37 మంది నిర్మాణ కార్మికులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. అయితే ప్రభుత్వం నుంచి ఒక్క కుటుంబానికి కూడా పరిహారం అందలేదని, ఇది అమానుషం అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి పట్టణంలో కేవలం రెండు లేదా మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు, ఏడు అంతకు మించిన అంతస్తులతో నిర్మాణాలు చేస్తున్న అటువంటి ప్రదేశాలు లో ఎటువంటి జాగ్రత్త లు పాటించడం లేదని వాపోయారు. తక్షణమే భవన నిర్మాణ కార్మిక చట్టం- 1996 ప్రకారం కార్మికుల కు అందాల్సిన హక్కులు, భద్రత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ లో నగర అధ్యక్ష, కార్యదర్శి సుందరం, చిన్న నాయకులు శ్రీరాములు, దాసు, వెంకటయ్య, మోదీన్, లక్ష్మణస్వామి, రాఘవ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిలో కరెంటు పోల్స్ విరగొట్టిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**మహిళా రైతులు సరస్వతమ్మ, నిర్మల**

బంగారుపాళ్యం జూన్ 22.మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కల్లూరి పల్లె రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్,280/1బి నందు 1.82 సెంట్లు భూమిలో మామిడి తోపు నందు ఇంటిని నిర్మించుకున్న సరస్వతమ్మ కుమార్తె నిర్మల ఆదివారం బంగారుపాళ్యం నందు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, మా గ్రామంలో సర్వేనెంబర్ 280/1బి విస్తీర్ణం 1.82 సెంట్లు భూమి సుమారు మా పూర్వీకుల నుండి సంక్రమించిన భూమి 40 సంవత్సరాలుగా మా అనుభవంలో ఉన్నది. రెవిన్యూ రికార్డులలోనూ,1బి, అడంగల్, పట్టాదారు పాసుబుక్, మొత్తం సరస్వతమ్మ అయిన నా పేరు పై రికార్డులు కలదు. మా గ్రామానికి చెందిన జయ చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, కిషోర్ రెడ్డి, మాలతి, మంజుల,



ప్రభాకర్ రెడ్డి,సూర్య కుమారి,లు ఈ భూమి మాది అంటూ దౌర్జన్యంగా మమ్మల్ని సాగు చెయ్యనివ్వకుండా అడ్డుపడుతున్నారు. ఇదివరకే మాకు కోర్టు నుండి ఈ భూమి మీదే అంటూ ఇంజక్షన్ ఆర్డర్ కూడా కల్పించారు. కోర్టు నుండి ఈ భూమిలో వేరే వారు ప్రవేశించకూడదని తదుపరి తీర్పు వచ్చేవరకు ప్రవేశించకూడదని కోర్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆర్డర్ కాపీని కలెక్టర్, తాసిల్దార్, రాతపూర్వకంగా మేము ఇవ్వడం జరిగింది. కానీ పై తెలిపిన వారు ఈ భూమి మాది అంటూ మాకు కోర్టు ఆర్డర్ ఉన్నా కాని పై తెలిపిన వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కావున అధికారులు ఇరువురి రికార్డులను పరిశీలించి పై తెలిపిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పత్రిక ముఖంగా తెలియపరుస్తూ అధికారులు న్యాయం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కల్లూరుపల్లికి చెందిన సరస్వతమ్మ, కుమార్తె నిర్మల, సరస్వతమ్మ అల్లుడు హరి మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా మంజునాథ్ ఏకగ్రీవం





పూతలపట్టు జూన్ 22 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ పూతలపట్టు మండల ఎస్సీ సెల్ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా మంజునాథ్ ఉపాధ్యక్షులుగా దూర్వాసులు ప్రధాన కార్యదర్శిగా హరి కార్యనిర్వహ కార్యదర్శిగా శ్రీధర్ ఎన్నుకున్నారు అదేవిధంగా చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామానికి చెందిన దాము ఎన్నుకోవడం జరిగినట్లు దొరబాబు చౌదరి తెలిపారు ఈ కార్యక్రమం ఒక ప్రైవేటు హోటల్ నందు ఆదివారం వారిని అందరూ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గొడుగు చింత దాము మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేర్చి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి ఎన్నుకునేందుకు పార్టీ నాయకులకు జిల్లా సాయి నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రమౌళి దళిత నాయకులు సుబ్బరాజులు వీరభద్రయ్య నాగయ్య ఏకాంబరం బూసిపల్లి దాము బీటెక్ నాగరాజు పూతలపట్టు కిట్టు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలను పివి పురం లోనే ఏర్పాటు చేయాలి: వందవాసి నాగరాజు

**మా బిడ్డలకు చదువు దూరం చేయొద్దు:తల్లిదండ్రులు**





రామచంద్రాపురం: మండలం లోని ప్రసన్న వెంకటేశ్వరపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను3,4,5 తరగతులను ఆదర్శ పాఠశాల పేరుతో విలీనం చేసే ఆలోచన విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పివి పురం గ్రామంలో సిఐటియు ఎస్ఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రజలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ పురంలో 42 మంది విద్యార్థులు ఉంటే, ఈ విద్యార్థులను బలిజపల్లి మోడల్ పాఠశాలకు మార్చడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రసన్న వెంకటేశ్వరపురం గ్రామంలోనే మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామస్తులు గ్రామంలో ఉన్న మా బడి మాకే కావాలి మాకు న్యాయం జరగాలి అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు. మా పిల్లలకు ప్రభుత్వ బడుల చదువుల కు దూరం చేయకండి సారూ అంటూ వేడుకొన్నారు. బలిజపల్లి మోడల్ స్కూల్ కు వెళ్లాలంటే రామిరెడ్డిపల్లి, ఎస్టీ కాలనీ గంగమాంబ పు రం, అరుంధతి వాడ పివిపురం గ్రామాల నుంచి విద్యార్థులు రాష్ట్ర రహదారిపై నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని మోడల్ పాఠశాలను పీ వీ పురం లోనే ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, డిమాండ్ చేశారు. పి.వి పురంలో మోడల్ స్కూల్ ఏర్పాటుపై సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల రాష్ట్ర కో..కన్వీనర్ అశోక్ కుమార్ ఎస్ఎఫ్ఐ నగరకార్యదర్శి తేజ గ్రామంలోని తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి**

రాజంపేట జూన్ 22 మనం న్యూస్: రాజంపేట టిడిపి కార్యాలయంఆదివారం రాజంపేట టిడిపి కార్యాలయంలో బాధిత కుటుంబానికి చేయూత అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తిరిగి గౌరవంగా జీవనం సాగించేలా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు అనంతరం ఆదివారం టిడిపి కార్యాలయంలో అన్నం నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు 81,897 రూపాయల చెక్కును వారికి అందించడం జరిగినది వారి కుటుంబ సభ్యులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కి ధన్యవాదాలు తెలుపడం జరిగినదిఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ రాజంపేట టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డి నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది




# మామిడి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**వైసిపి మహిళ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి**

పూతలపట్టు జూన్22 (మనం న్యూస్): మామిడి పండించిన రైతులను ఆదుకోవడంలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పూతలపట్టు మహిళా నాయకురాలు పూతలపట్ట గౌహతి సుబ్బారెడ్డి తీవ్రంగా ఒక ప్రకటనలో ఖండించారు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ మంగళవారం బంగారుపాలెం లోనే మార్కెట్ యార్డు వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు మహిళ నాయకురాలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి రైతులు కు మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు విలవిల దాడి పోతున్నారని అదే మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు మంగళవారం ఉదయం బంగారుపాలెం మార్కెట్ యార్డ్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలకు బంగారు పాల్యం తవణంపల్లి యాదమరి ఐరాల పూతలపట్టు మండలాల నుండి రైతులు వైఎస్ఆర్పిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు

24న సొంత గ్రామానికి వస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్: ఆరుమని గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే ను ఆహ్వానిస్తున్న గ్రామ ప్రజలు: పూతలపట్టు జూన్22 (మనం న్యూస్): పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళి మోహన్ సొంత గ్రామమైన గోడ చింత గ్రామానికి ఈనెల 24న వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఆరుమని గంగమ్మ జాతరకు ఆయనే ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు గుడిచింత ఆరమని గంగమ్మ జాతర సంబరాలు సోమవారం నుంచి ఆరంభం అవుతుందని అన్నారు మంగళవారం ఉదయం చల్ల పోసి సాయంత్రం సత్యమ్మ వద్ద పొంగల్ పెడుతున్నమని అన్నారు అదే రాత్రి తొమ్మిది గంటలకు కీచక వధ నాటకం ఆర్కెస్ట్రా జరుగుతున్నట్లు తెలిపారు ఈ జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మహిళ మోహన్ స్వామివారికి మొక్కులు చెల్లిస్తారని స్వామి వారికి ప్రత్యేక పూజలు అతని చేతుల మీదగా జరిపిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు పార్టీలకు అతీతంగా జాతరకు ఆయన వస్తున్నట్లు తెలిపారు అందరూ కలిసికట్టుగా జాతర కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని కోరారు అందరూ దయకార్యాన్ని భక్తిశ్రద్ధలతో పూజించి మొక్కులు చెల్లించుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 23వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.





చౌడేపల్లి జూన్ 22 మనం న్యూస్: ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులను రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు మండలంలోని పుదీపట్ల పంచాయతీ తిరుమనిపల్లికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు శేఖర్ కుమార్తె పెళ్లి ఇటీవల జరిగింది దీంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆ జంటను ఆశీర్వదించారు అదేవిధంగా ఓ గృహప్రవేశానికి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప మాజీ జడ్పీ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ జడ్పిటిసి దామోదర్ రాజు మండల వైసీపీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీలు అంజిబాబు రుక్మిణమ్మ నాయకులు రవిచంద్ర రెడ్డి పద్మనాభరెడ్డి గ్రంథ మంజునాథ్ నవీన్ వెంకటరమణ వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైయస్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీ నియామకం




చౌడేపల్లి జూన్ 22 మహా న్యూస్: వైయస్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీని నియమిస్తూ పార్టీ కేంద్రీయ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి ఇప్పటికే మండలాధ్యక్షుడుగా నాగభూషణ రెడ్డి నియమితులయ్యారు నూతన కార్యవర్గ నియామకం ఇలా ఉన్నాయి మండల ఉపాధ్యక్షులుగా కొండపల్లి రమణ ఏ వెంకటరమణ అమర్నాథ్ ప్రధాన కార్యదర్శులుగా రానా నాగరాజా రమేష్ హరీష్ కోశాధికారిగా విజయ్ కుమార్ కార్యదర్శులుగా యశ్వంత్ రాజు రాజారెడ్డి అల్తాఫ్ గిరి మంజునాథ్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా మునికృష్ణమనాయుడు గిరినాథ్ రెడ్డి భాస్కర్ బాబు నరసింహులు రెడ్డి రాజా శివశేఖర శ్రీనివాసులు రమేష్ చిన్న రెడ్డి అప్ప రెడ్డి ఓబుల్ రెడ్డి మునిరాజా విజయ్ కుమార్ అమరనారాయణ శేషు మల్లికార్జున గంగాధర యోగానంద జగదీష్ వెంకటరమణాలను నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి వారందరికీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

## గుర్తు తెలియని వాహనం డీ కొని ఒకరు మృతి

**ఇద్దరికి తీవ్ర గాయాలు**



రామసముద్రం, జూన్ 22 మనం న్యూస్ : గుర్తు తెలియని వాహనం డీ కొని వృద్ధురాలు మృతి మరో ఇద్దరకీ తీవ్ర గాయాలు.రామసముద్రం మండలం చెంబకూరు పంచాయితీ బలిజపల్లి క్రాస్ వద్ద శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం డీ కొని ద్విచక్రవాహనంలో వెళుతున్న నీరుగుట్టి శ్రీనివాసులు, లక్ష్మి నరసమ్మ, కృష్ణమ్మ లకు తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకొన్న నరసమ్మ కుటుంబీకులు ఘటన స్థలానికి చేరుకొని 108 రక్తపు మాడుగులో ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు 108 వాహనం అందుబాటులో లేనందువలన ఒక ప్రవేటు వాహనంలో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తెసుకెళ్లారు,అయితే లక్ష్మి నరసమ్మ అప్పటికే చనిపోయినట్లువైద్యాధికారులు కుటుంబీకులకు తెలియచేసారు, నీరుగుట్టి శ్రీనివాసులను మెరుగైన చికిచ్చ కోసరం తిరుపతి రుయాకు రిఫరెన్స్ చేయగా, అక్కడి నుండి వేలురు సి ఎం సికి మెరుగైన చికిత్స కు తరిలించారు. విషమంగా ఉన్నకృష్ణమ్మను మెరుగైన చికిత్స కోసరం మదనపల్లి ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించారు. లక్ష్మి నరసమ్మ కుటుంబీకులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రూరల్ సి ఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు కేసును ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ విశ్రాంత డ్రైవర్ ఆర్కే నాయుడు సేవలు అమోఘం

**ఆర్కే నాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



రామచంద్రాపురం: మండలం కమ్మకండ్రిగ పంచాయితీ రంగారెడ్డి మిట్ట గ్రామానికి చెందిన ఆర్కే నాయుడు ఆర్టీసీ డ్రైవర్ గా అందించిన సేవలు అమోఘమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆదివారం గ్రామంలో జరిగిన ఆర్కే నాయుడు కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరైనారు. ఆర్కే నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి , ఎమ్మెల్యే నాని ఆర్.కె నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఉతర్చారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో ఆర్కే నాయుడు అందించిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు,సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, ఎన్ చిన్నబాబు, కొట్టే నరసింహారెడ్డి, చేకూరి వెంకట ప్రసాద్. కొట్టే ధనంజయ రెడ్డి. కే మునిరామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి గ్రామంలో ఎం జి ఎం ఉచిత వైద్య శిబిరం




శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్: కేవీబీ పురం మండలం కాట్రపల్లి గ్రామంలో ఆదివారం ఎం జి ఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కాట్రపల్లి, చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు దాదాపు 200 మంది పాల్గొన్నారు. రోగులకు అవసరమగు పరీక్షలు ఉచితంగానే చేసారు. పరీక్షల అనంతరం అవసరమగు మందులు కూడా ఉచితంగానే అందజేశారు. కాట్రపల్లి గ్రామంలో ఈ వైద్య శిబిరం నిర్వహణ శ్రీకాళహస్తి బీజేపీ అధ్యక్షులు కోలా ఆనంద్ పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమం లో హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, డాక్టర్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

**ఫిజికల్ డాక్యుమెంటు విధానాన్ని అమలు చేయాలి.**

**రాష్ట్ర జేఏసీ సభ్యులు గుంటి వేణుగోపాల్ డిమాండ్.**



కడప జూన్ 22: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు 2025 లో పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల జాయింట్ యాక్షన్ (జేఏసీ) నాయకులు గుంటి వేణుగోపాల్, సీఎం కేశవులు, ఫరూక్, రియాజ్, దామోదర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పాత రిమ్స్ లోని బీసీ భవన్ నందు జరిగిన రాయలసీమజిల్లాల దస్తావేజు లేఖర్ల ,స్టాంప్ వెండర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు -2025 గురించిఈనెల 25వ తేదీ వరకు ప్రజాభిప్రాయం సేకరణ తీసుకుని దేశవ్యాప్తంగా పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకురావాలనె ప్రయత్నాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో కూటమినేతలు రిజిస్ట్రేషన్ శాఖలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ వ్యతిరేకించాలని దీనివలన ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి తద్వారా ఓట్లు సంపాదించుకొని గద్దెనెక్కిన కూటమి నేతలు మరల పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. పేపర్ లెస్ రిజిస్ట్రేషన్లు అన్ని డిజిటల్ లాకర్ లో ఉంటాయని దీనివలన సైబర్ క్రైమ్ జరిగి ప్రజలు ఆస్తులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. కోట్లాది రూపాయలు హెచ్చించి కొనుగోలు చేసిన ఆస్తులకు లక్ష ల రూపాయలు ఖర్చుపెట్టి రిజిస్ట్రేషన్ చేసుకునేటువంటి కక్షిదారులకు ఆస్తుల యొక్క దస్తావేజులు చేతికి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ విధానం అమలు చేయడం వలన దేశవ్యాప్తంగా లక్షలాదిమంది దస్తావేజులేఖర్లు, స్టాంప్ వెండర్లు జీవనోపాధి కోల్పోతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు పైన పునరాలోచించి పేపర్ లేస్ విధానాన్ని ఉపసంహరించుకొని ఫిజికల్ డాక్యుమెంటు విధానాన్ని అమలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో దాదాపుగా రెండు సంవత్సరకాలంగా నాన్ జ్యుడీషియల్ స్టాంపులు సప్లై చేయకపోవడంతో ప్రజలు, వెండర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ బిల్లులో పేపర్ లెస్ విధానాన్ని ఉపసంహరించుకొని ఫిజికల్ డాక్యుమెంట్ విధానాన్ని అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో కె. ఓబులేసు యు.సంజీవరాయుడు, సురేష్ కుమార్ రెడ్డి, బసవరాజు, రామసుబ్బయ్య, వై. సుబ్బరాయుడు, కె.రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి ,జమాల్దిన్, సిద్దు హుస్సేన్, రవిబాబు, దస్తావేజులేఖర్లు స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

# వేముల వెంకటేష్ ఆశయాలను కొనసాగిస్తాం

**జాతీయ వడ్డెర సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య..**



కర్నూలు జూన్ 22 బ్యూరో :జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు స్వర్గీయ వేముల వెంకటేష్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రముఖ బీసీ నాయకుడు జాతీయ వడ్డెర సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు.. ఆదివారం ఉదయం పది గంటలకు కర్నూల్ బీసీ భవన్ లో స్వర్గీయ వేముల వెంకటేష్ సంతాప సభ జరిగింది.. ఇటీవల అనారోగ్య కారణాలవల్ల వేముల వెంకటేష్ మృతి చెందాడు... జాతీయస్థా యిలో జాతీయ వడ్డెర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉండి.. జాతీయస్థాయిలో వడ్డెర హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుని సంఘం కోల్పోవడం .. సంఘానికి తీవ్రమైన లోటు అని లక్ష్మీకాంతయ్య అన్నారు.. వెంకటేశ్ చేసిన పోరాట స్ఫూర్తితోనే వడ్డెరల ఉద్యమం కొనసాగుతుందన్నారు... జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి. నక్కల మిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ .. వేముల వెంకటేష్ ఆర్ కృష్ణయ్య శిష్యుడని.. గుండె ధైర్యం కలిగిన గొప్ప పోరాట యోధుడిని బీసీలను కోల్పోయామని. వడ్డెర సంఘ చరిత్రలో వేముల వెంకటేష్ పోరాటం. జీవితాంతం గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కే.మాధవి. అయ్యన్న యాదవ్. సిహెచ్ మద్దయ్య చంద్రశేఖర్ యాదవ్.. వడ్డెర సంఘం నేతలు. ఓర్సు రామసుబ్బయ్య . చంద్రికమ్మ. రామకృష్ణ. చల్ల వెంకటేశ్వర్లు సర్వేశ్వర బాబు. రాఘవేంద్ర లక్ష్మన్న. పెద్ద వెంకట రాముడు మద్దిలేటి. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహపూరితమైన వాతావరణంలో డివైఎఫ్ఐ కర్నూలు న్యూసిటీ మహాసభలు






కర్నూలు జూన్ 22 బ్యూరో : ఆదివారం రోజు న డివైఎఫ్ఐ కర్నూలు న్యూసిటీ మహాసభలు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగాయి. మహాసభల ప్రారంభ సూచికంగా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర,నగర కార్యదర్శి హుస్సేన్ భాష,మాజీ నాయకులు సీ.హెచ్ సాయిబాబా మాట్లాడుతూ 1980 నవంబర్ లో సంఘం ఆవిర్భవించినప్పటి నుంచి స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్,అల్లూరి సీతారామరాజు,అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో డివైఎఫ్ఐ పనిచేస్తుందని వారు తెలిపారు. దేశంలో ప్రధానంగా యువతీ,యువకులను మంచి మార్గంలో నడిపించడానికి నిరంతరం పనిచేసే సంఘం డివైఎఫ్ఐ అని,స్థానికంగా ప్రభుత్వమే పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాడే సంఘం డివైఎఫ్ఐ అని వారు తెలిపారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల రోజురోజుకి నిరుద్యోగం పెరిగిపోతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్,కార్పొరేట్ పరం చేయడం వల్ల డిగ్రీలు,పీజీలు,బిటెక్ లు చేసిన యువత స్థానికంగా పరిశ్రమలు లేక వారి చదువుకు తగ్గ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని,దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు కూలిపని చేసుకుంటూ,ఆటోలు వేసుకుంటూ రకరకాల పనులు బతుకుతున్నారని వారు తెలిపారు. చెడు వ్యసనాల వైపు వెళుతున్నారని,ప్రధానంగా డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనికి ప్రధాన కారణం ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిపోవడం అని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్థానికంగా గ్రామాలలో గాని వార్డులలో గాని ప్రజలు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని భవిష్యత్తులో యువత సహకారంతో డివైఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. మీటింగ్ అనంతరం డివైఎఫ్ఐ కర్నూలు న్యూసిటీ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా ఇమ్రాన్,హుస్సేన్ బాషా లను ఎన్నికున్నారు. ఉపాధ్యక్షులుగా వీరేష్,ధను,రాజా,ఖాసిం, సహాయ కార్యదర్శులుగా విజయ్,విక్రం,మహేష్,శివ శంకర్, మొత్తం 15 మందితో నూతన న్యూసిటీ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మహాసభకు వివిధ వార్డుల నుంచి డివైఎఫ్ఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సంక్షేమ వసతి గృహాల సంక్షేమాన్ని గాలికి**

**ఇంచార్జ్ వార్డెన్ల ఆస్తులపై సిట్ విచారణ జరపాలి**



కడప జూన్ 22: జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ వార్డెన్స్ అక్రమాస్తులపై సిట్ విచారణ చేపట్టాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు.

స్థానిక కడప నగరంలోని నెంబర్ 3 హాస్టల్ ను ఆర్ఎస్ఎఫ్ బృందం పరిశీలించారు. అనంతరం విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులను సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయన్నారు. కాస్మోటిక్, మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న కమాటి, వాచ్మెన్, వంట మాస్టర్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఒకే వార్డెన్ కు రెండు మూడు హాస్టల్స్ ఇన్చార్జులుగా ఇచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడడానికి జిల్లా అధికారులే లైసెన్సులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇన్చార్జిల పాలనలో ఒక్క హాస్టల్ నుండే ఇతర హాస్టల్స్ కు భోజనం సప్లై చేయడం ఏమిటంటే వారు ప్రశ్నించారు ఫిల్టర్ వాటర్ ఇవ్వకపోవడం కారణంగా విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. బాత్రూంలో శుభ్రం చేయకపోగా కనీసం డోర్లు కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు తక్షణమే జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ వార్డెన్స్ ఆస్తులపై సిట్ విచారణ చేపట్టాలని, ఇన్చార్జి వార్డెన్ కు కొమ్ము కాస్తున్న జిల్లా సంక్షేమ వసతి గృహాల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేతాజీ సిద్ధాంతాలే ఈ దేశానికి ప్రత్యామ్నాయం

**ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వీ. సుందర రామరాజు**





కడప జూన్ 22: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 జూన్ 22న స్థాపించిన అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ ఏఐఎఫ్ బి పార్టీ 86 వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కడప ఐటిఐ సర్కిల్ లో పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ఏఐఎఫ్బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి,వి, సుందర రామరాజు ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1939 సంవత్సరం జూన్ 22వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ కులమతాలకు అతీతమైన, అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం, బావ భౌతిక వాదాలకు అతీతమైన, ప్రకృతి వాద విధానంతో మనిషి జీవనం సాగాలని, దేశభక్తితో కూడిన దేశాన్ని మార్చాలి! దేశాన్ని రక్షించాలి! ప్రకృతి వనరులను ప్రజలకు పంపిణీ చేయాలని వారుకోరారు. అదే విధంగా విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే జరగాలని,, వ్యవసాయరంగం పారిశ్రామికీకరణ సమతూకము ఉన్నప్పుడే సమాజం అభివృద్ధిని సాధిస్తుందని, భారతదేశంలో సోషలిస్ట్ స్థాపన తప్పనిసరిగా జరగవలసి ఉంటుందని ఉద్దేశంతో లక్నో నగరంలో అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించడం జరిగిందని వారు తెలిపారు. అప్పటినుండి ప్రజా సమస్యల పట్ల నిరంతరం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాడుతూనే ఉందని వారు తెలిపారు. పతాకావిష్కరణ అనంతరం కేకు కట్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ బి జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్, జిల్లా నాయుకులు అఖిల్ పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఎన్ కండ్రిగలో ఎంపీ గురుమూర్తి జన్మదిన వేడుక



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 22,మనం న్యూస్. తిరుపతి ఎంపీ గురుమూర్తి జన్మదిన వేడుకను మండల కేంద్రం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల వైకాపా అధ్యక్షులు మణి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉగ్గుముడి గురునాథం, నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ రాకేష్, గురవయ్య,ఎంపిటీసీ సురేష్, నాగూర్, చిరంజీవి, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కావమ్మ కథవార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్. గాంధీ వీధిలో వెలసి ఉన్న శ్రీ కావమ్మ మారయ్య, శ్రీరామ మందిరం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా జూలై 4, 5 ,6 తేదీలలో నిర్వహించే శ్రీ కావమ్మ మారయ్య కథ కరపత్రాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిధులు ఆలయ నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ నెల్లూరు రవికుమార్, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ వడకలూరు మస్తానయ్య చేతుల మీదుగా శ్రీ కావమ్మ, మారయ్య కథ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నెల్లూరు కన్నయ్య,నెల్లూరు జగదీష్, కాత్రపల్లి చంద్రశేఖర్, నెల్లూరు గాంధీ, నెల్లూరు శివ ప్రసాద్, బెట్టెం వెంకటేశ్వర్లు, పనబాకం శరవణ కుమార్, నెల్లూరు సతీష్, కాత్రపల్లి మోహనకృష్ణ,పాడి కమలాకర్, ఆర్ముగం, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన.. పెద్దిరెడ్డి



మనం న్యూస్ సదుం జూన్ 22: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం దిగువ జంద్రపేట నివాసి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మాజీ మంత్రి, పుంగనూరు %మీూా% పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి, ఆయన సోదరుడు తంబళ్లపల్లి %మీూా% పెద్ది రెడ్డి ద్వారకనాథ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు వీరితోపాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్ది రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి,రెడ్డెప్ప రెడ్డి, శివారెడ్డి ఇమ్రాన్, భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దామలచెరువు మ్యాంగో నగర్‌ను సందర్శించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



పాకాల ,జూన్ 22,మనం న్యూస్:పాకాల మండలం దామల చెరువు మ్యాంగో నగర్ రైతులతో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూ సమస్యలపై కూటమి ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు సుమారు 200 కోట్లు చెల్లించేందుకు సిద్ధపడింది తెలిపారు. మామిడి రైతులు అధైర్య పడవద్దని చివరి కిలో వరకు కిలో కు 4 రూ" అదనపు ధరను ప్రభుత్వం చెల్లిస్తుంది. మామిడి రైతుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించాం అందులో భాగంగానే మంత్రిగారు దామలచెరువుకు రావడం జరిగింది అని పులివర్తి నాని పేర్కొన్నారు. గుజ్జు పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి మరింత రేటు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాం. ర్యాంపుల వద్ద ప్రత్యేక బృందాలను నియమించి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ, ఏపీఎం, ఇతర అధికారులను మ్యాంగో నగర్ లోనే ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే కుక్కల పల్లె ప్రజల నీటి సమస్యకు వేంటనే నూతన బోర్ ఏర్పాటు చేసి నీటి సమస్యకు పరిష్కకారం చూపాలి అని అధికారులను ఆదేశించారు.

## పోలి గ్రామదేవత కు సారె సమర్పించిన బొజ్జల రిషితరెడ్డి



శ్రీకాళహస్తిరూరల్, జూన్ 22,మనం న్యూస్. మండలంలోని పోలి గ్రామం గ్రామ దేవత కుంభాభిషేకం ఆదివారం వేడుకగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అమ్మవారికి సారే సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా హీరో విజయ్ పుట్టినరోజు సంబరాలు

చిత్తూరు జిల్లా పూతలపట్టు జూన్ 22: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యువత అభిమానులు తమిళ నటుడు టీవీకె పార్టీ అధ్యక్షుడు దళపతి విజయ్ 51 వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్తూరు విజయ్ అభిమానుల సంఘము (రిజిస్ట్రేషన్. నెంబర్. 09/2023) చిత్తూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విజయ్ పేరిట ప్రత్యేక పూజలు చేయించి, అనంతరం స్థానిక పట్టణ నిరాశ్రయుల వసతి గృహము నందు 50 మంది నిరాశ్రయులకు మధ్యహన భోజనం, అలాగే సాయంత్రం స్థానిక కరుమారి అమ్మ ఆలయం దగ్గర కేక్ కట్ చేసి విజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పురుషోత్తం, కార్యకర్తలు శరత్, బాబు, మనోజ్, అర్జున్, ధనుష్, అరవింద్, కిరణ్, మౌళి, విజయ్ అభిమానులు పాల్గొన్నారు.